

లింగాల : ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ప్రచారంలో బారులు తీరిన ప్రజలు

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మళ్లీ కష్టాలే..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

లింగాల, నవంబర్ 24 : తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, ఇప్పటికే తెలంగాణను అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వానికి మరోమారు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాయవరం, చెన్నంపల్లి, పద్మన్నపల్లి, ధారారం, అప్పాయిపల్లి, కొత్తకిష్టంపల్లి, సూరాపూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా గువ్వల బాలరాజుకు ప్రజలు, గులాబీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది తెలంగాణ ప్రభుత్వమేనని అచ్చంపేటలో కారు స్పీడుకు ప్రతిపక్షాలు గల్లంతు అవుతాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో అచ్చంపేటను అన్ని విధాలా అభివృద్ధి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నా రు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిన కాంగ్రెస్‌కు మళ్లీ ఓటు వేస్తే నష్టపోయేది ప్రజలేనని గుర్తు చేశారు. అందుకే మరోసారి అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకొని అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, జిల్లా నాయకుడు కేటీ తిరుపతయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రైతాంగానికి బీఆర్ఎస్ పెద్దపీట

- ఎంజీకేఎల్ఐ ద్వారా పంటలకు సాగునీరు
- నాటికీ.. నేటికీ కందనూలు ఎంతో అభివృద్ధి
- పాలెంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తా..
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న పాలెం గ్రామస్తులు

బిజినేపల్లి, నవంబర్ 24: రైతాంగానికి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందులో భాగంగానే రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, పంట పొలాలకు సాగునీరు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించడం జరిగిందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుడ్లనర్వ, పాలెం, ఖానాపూర్, బోయాపూర్, మహాదేవునిపేట, బిజినేపల్లి, సల్కర్‌పేట, వడ్డేమాన్, అల్లిపూర్, మామ్మాయిపల్లి, సాయిన్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజీకేఎల్ఐ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగునీరు అందించినట్లు చెప్పారు. గత పాలకుల హయాంలో రైతులు ఎరువులు విత్తనాల కోసం పోలీస్ స్టేషన్‌లో లైన్‌లో నిలబడి తీసుకున్న పరిస్థితులు ఉన్నాయని, కానీ సీఎం సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వంలో పుష్కలంగా ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచిందన్నారు. ఎన్నికలు అయిపోయిన వెంబడే బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. నాటికి నేటికి నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో పంట పొలాలకు సాగునీరు లేక వర్షాధారంపైనే రైతులు పంటలు సాగు చేసుకునేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కాల్వలు తీసి వదిలి పెట్టడం జరిగిందని, ఎలాగైనా రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో కాల్వల వెంబడి పాదయాత్ర నిర్వహించి రూ.2వేల కోట్లు నిధులతో ఎంజీకేఎల్ఐ కాల్వను పూర్తి చేసి పంటలకు నీరు అందించడం జరిగిందన్నారు. అంతకుముందు పంట పొలాలకు సాగు నీరు లేక రైతులు ఆత్మహత్య చేసుకునేవారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ట్రస్టు ద్వారా పేదవారికి పెళ్లిండ్లు, ఐదు రూపాయల భోజనం, ఉచిత కోచింగ్ సెంటర్లు నిర్వహించడం జరిగిందని వివరించారు. సుబ్బయ్యను ఆదర్శంగా తీసుకొని పాలెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. పాలెం గ్రామంలో గల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా ఏర్పాటు చేసి చెరువు మధ్యలో సుబ్బయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. రూ.రెండు కోట్లతో గ్రామంలో పాఠశాలను నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రజలు అభివృద్ధి చేసే బీఆర్ఎస్ నాయకులను ఎన్నుకోవాలని, నాగర్‌కర్నూల్ గడ్డపై మరోసారి గులాబీ జెండా రెపరెపలాడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మర్రికి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ కుర్మయ్య, సింగిల్ విండో చైర్మన్ బాలరాజ్‌గౌడ్, లావణ్య నాగరాజు, పులేందర్ రెడ్డి, మహేశ్‌రావు, విజయ్, బాలస్వామి, మహేశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్, చెన్నయ్య, రఘుమారెడ్డి, శ్రీశైలం, సుదర్శన్‌గౌడ్, రాజేశ్, కృష్ణ, మల్లికార్జున్, వెంకటయ్య, మాసయ్య, కల్యాణి, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- పనిచేసే వారినే ఎన్నుకోవాలి
- కాంగ్రెస్ వస్తే దళారులదే రాజ్యం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



దవాజీపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, నవంబర్ 24 : ఈ ఎన్నికల్లో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ సారథ్యంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేమద్దుల, కిష్టాపూర్, కిష్టాపూర్ తండా, అన్నారం, దవాజీపల్లి, మాందాపూర్, చింతకుంట, మల్లాయిపల్లి, రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లేయాలని సూచించారు. 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలకు పాల్పడడమే తప్పా ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ పేదల ప్రజల సంక్షేమం కోసం ఆసరా, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపు మాటలు నమ్మరాదని, వారిని నమ్మి ఓట్లేయరాదని తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే రూ.400లకే సిలిండర్, రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా, ఆసరా పింఛన్లు, రైతు బంధు రెట్టింపు చేయడంతోపాటు అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యంతో లంచాలు లేనిదే పనులు జరుగవని, అందుకే పనిచేస్తే వారిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని కోరారు. అనంతరం రేమద్దుల, చింతకుంట గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన 20మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దవాజీపల్లిలో గ్రామస్తులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ వెంకటయ్యనాయుడు, నాయకులు చంద్రశేఖర్‌నాయక్, ఠాకూర్‌నాయక్, రవిరెడ్డి, సురేందర్‌గౌడ్, ప్రసాద్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, కథాల్, శివనాయక్, దామోదర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, దాసునాయక్, వీరసాగర్, సర్పంచ్ మేస్త్రీ రాములు, ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు

నాగర్‌కర్నూల్, నవంబర్ 24: జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతీ ఖర్చును లెక్కించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బేరారామ్ చౌదరి అన్నారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల వివరాలపై భేరారామ్ చౌదరి రోజువారి అకౌంట్స్ రెండో విడుత తనిఖీని శుక్రవారం పరిశీలించారు. నామినేషన్లు వేసిన రోజు నుంచి గురువారం వరకు అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలను ఆ పార్టీ ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థుల ఖర్చుల నమోదులో తేడా రావద్దు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ ప్రత్యేక అధికారి శ్యాంబాబు, సహాయ వ్యయ నోడల్ అధికారి జహంగీర్, పరిశీలకులు లైజన్ ఆఫీసర్ మ న్సూర్, అకౌంట్స్ బృందాల అధికారులు పాల్గొన్నారు.

# మరోమారు ఆదరించండి

- అభివృద్ధి చేసే నాయకులను గెలిపించండి
- కల్వకుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, నవంబర్ 24 : రాష్ట్రంలో ముస్లిం సోదరులకు అండగా ఉండటంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి బీఆర్ఎస్ మానిఫెస్టో కరపత్రాలను ముస్లింలకు పంచుతూ బీఆర్ఎస్ అభ్యర్థినైన తనకు ఓటు చేయాలని ఎమ్మె ల్యే జైపాల్‌యాదవ్ అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ లౌకికభావాలు ఉన్న పార్టీ అని, అన్ని మతా ల ప్రజలను సమానదృష్టితో చూస్తుందని చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్‌తోఫాలు ముస్లిం కుటుంబాలకు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన సంక్షేమ పథకాలు, రాబోయే ప్రభుత్వం లో ఇవ్వబోయే సంక్షేమ పథకాలను ముస్లిం సోదరులకు వివరించారు. కల్వకుర్తి మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చామని, పట్టణాన్ని అన్నింటా అభివృద్ధి చేశామని, ప్రతి కాలనీలో ప్రగతి పరుగులు పెట్టించినట్లు గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే గారడీ మాటలు నమ్మవద్దని, వారికి ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. తనను ఆశీర్వదించి, కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కో రారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, మార్కెట్ చైర్మన్ శ్రీశైలం, బీఆర్ఎస్ నా యకులు మనోహర్‌రెడ్డి, బావండ్ల మధు, గోపాల్‌తో పాటు ముస్లిం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో మైనార్టీలను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు